తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

21 ఫిబ్రవరి 2025

సంపుటి : 240

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# రేఖాగుప్తా అనే నేను

## ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్‌డి పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ,తరంగాలు

దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. -మిగతా 2 లో



# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఏపీకి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్నిసర్వనాశనం చేశారు
- బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,తరంగాలు

ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. -మిగతా 2 లో



# ఎన్నిక ఏదైనా విజయం మనదే

- ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ నేతలకు బీజేపీ మధ్యాహ్న విందు

న్యూఢిల్లీ,తరంగాలు

ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. -మిగతా 2 లో



# కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆర్

- దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, తరంగాలు

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రె అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. -మిగతా 2 లో

# సీఎం రేవంత్ మొద్దు నిద్ర వీడాలి

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- మీతో కాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది
- మాజీ మంత్రి హరీశ్‌రావు





హైదరాబాద్,తరంగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. -మిగతా 2 లో



# యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

- కలసి పోరాడుదామని భట్టి పిలుపు

తిరువనంతపురం,తరంగాలు

యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. -మిగతా 2 లో

# పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం

- ఢిల్లీ సీఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన
- హిమాలయాలకు వెళుతున్నారా అంటూ...సెటైర్లు
- నవ్వులు పూయించిన మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,తరంగాలు

దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చర్యపోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా -మిగతా 2 లో



# స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సీఎంకు ఆహ్వానం

- ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

హైదరాబాద్,తరంగాలు

యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# రేఖాగుప్తా అనే నేను

(మొదటి తరువాయి)

లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

(మొదటి తరువాయి)

కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు.

# సీఎం రేవంత్ మొద్దు నిద్ర వీడాలి

(మొదటి తరువాయి)

పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

## పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం

(మొదటి తరువాయి)

జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మొత్తానికి పవన్ కల్యాణ్‌ను ప్రధాని మోడీ పలకరించడం.. దానికి నవ్వుతూ పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చిన వీడియో వైరల్‌గా మారిపోయింది..అయితే, సోషల్ మీడియాలో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు ఆ వీడియోను షేర్ చేస్తూ.. అది పవన్ రేంజ్.. ప్రధాని మోడీ.. పవన్ కల్యాణ్‌కు ఇచ్చే గౌరవం అంటూ కామెంట్లు పెడుతున్నారు..

## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆర్

(మొదటి తరువాయి)

చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడాని కి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పా రని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేందప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

# ఎన్నిక ఏదైనా విజయం మనదే

(మొదటి తరువాయి)

అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏదైనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి.. రాజధాని అమరావతి పనులు స్థితిగతులను మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి అన్ని విధాలా తోడ్పాటు ఉంటుందని చెప్పగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు చెప్పినట్లు సమాచారం. ఓవైపు ఏపీలో కూటమి నేతల మధ్య విబేధాలు ఉన్నాయంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికగా ఈ విమర్శలకు ప్రధాని మోదీ చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. వేదికపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇద్దరితో చమత్కరించిన మోదీ మిగతా ఎన్డీయే నేతలతో పోలిస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో కూటమి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవనే విషయం స్పష్టమైంది.

# యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

(మొదటి తరువాయి)

విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**కేసముద్రం, ఫిబ్రవరి 20, (తరంగాలు)**
పెనుగొండ గ్రామంలో మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి పెనుగొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి సబ్ సెంటర్ ను సందర్శించారు.పి ఓ ఎస్ మిషన్ మరియు స్టాక్ రిజిస్టరు మరియు ఎరువుల గోదామును తనిఖీ చేసి సెల్ పాయింట్ ఇన్చార్జిలకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు రైతు సోదరులు తమకు కావలసిన ఎరువులను,తమ ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు.రైతులు తమ కావాల్సిన యూరియాను పంటకు కావలసిన మోతాదులో మాత్రమే వినియోగించాలని వారు సూచించారు.అధిక మోతాదులో యూరియాని వినియోగించడం వలన,వరిలో అగ్గి తెగులుతోపాటు,సుడిదోమ ఎక్కువ అవకాశం ఉన్నదని,మొక్కజొన్న లో కూడా కత్తెర పురుగు,రసం పీల్చే పురుగుల ఉధృక్తి పెరిగే అవకాశం ఉన్నందున,మోతాదులో మాత్రమే వినియోగించుకోవాలని వారు కోరారు.రైతులకు కావలసిన యూరియా ప్రాథమిక వ్యవసాయ సంఘాలు,మరియు ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నదని వారు తెలిపారు.అనంతరం పెనుగొండ గ్రామ శివారులో యాసంగిలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేసే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పరిశీలించారు.రైతు సోదరులు వారు యాసంగి సీజన్లో పండించిన వరి మొక్కజొన్న మరియు ఇతర పంటల వివరాలను తప్పనిసరిగా ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే ద్వారా పంట నమోదు చేయించుకోవడం వలన,వారు పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగదని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాద్ డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి పెనుగొండ సాయి చరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు..రూ,, 2,10,000/- జరిమానా

**-అర్బన్ సీఐ భాను ప్రకాష్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం :**
ఇంటి బయట ఆడుకుంటున్న పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితులకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2 లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె.ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2021 ఫిబ్రవరి 7 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాయమాటలతో బలవంతంగా మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో సీఆర్.నం.70/2021.ఎస్ సి. పి ఓ సి ఎస్ ఓ .198/2021.యు/ఎస్ 376ఎ బి,366,294(బి),323,506,109 ఐపీసీ & ఎస్ ఈ సి.4 & 17 ఆఫ్ పి ఓ ఎస్ సి ఓ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ,సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు.ఈ కేసు విచారించిన జడ్జి,బాలిక కిడ్నాప్ లైంగికదాడికి పాల్పడిన ఏ1 నిందుతుడు కాలేపల్లి సంపత్ 25 సం,,(ఆటో డ్రైవర్,రమణగుట్ట ఖమ్మం) సహకారించిన ఏ2 నిందుతుడు పసువుల నవీన్ 25 సం,(పెయింటర్,మంచికంటి నగర్,ఖమ్మం) లకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధించారని తెలిపారు.ఈ సందర్భంగా కీలకమైన కేసులోని నిందుతులు నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్,ఇన్స్‌పెక్టర్ వెంకన్న బాబు,(ప్రస్తుతం డిఎస్పీ ఇంటిలిజెన్స్) ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్,కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రావు,నాగేశ్వరరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్షించారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**-విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**



**గణపురం ఫిబ్రవరి 20( తరంగాలు):**
కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలనివిద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సోసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు.ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం సరిత కుమారస్వామి సదానందం ముస్తాక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ





**కేసముద్రం,ఫిబ్రవరి20, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల అర్పణపల్లిలో ఉపాధ్యాయుడు ఉటుకూరి ప్రణయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పాఠశాలలోని విద్యార్థులే ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాలుగవ తరగతి విద్యార్థిని గంధసిరి నిహారిక ఉపద్యాయుడి కోసం ప్రత్యేకంగా కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం పాఠశాల విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఉపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మరియు అంగన్వాడీ పిల్లలకు అరటిపండ్లు,చిక్కీలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.నర్సింహారాజు,ఎన్.నరసింహ స్వామి,బి.సురేష్ కుమార్,విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరానికి అపూర్వ స్పందన





**చెన్నారావుపేట ఫిబ్రవరి 19 (తరంగాలు)**
చెన్నారావుపెట మండల కేంద్రంలో శంకర కంటి హాస్పటల్ ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది చెన్నారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలం లోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్ళు హాజరు అయ్యారు ఇందులో నుండి కంటి చూపు ప్రాబ్లం వున్న వాళ్ళు 62మంది కంటి ఆపరేషన్ కి సెలెక్ట్ కావడం జరిగింది వీరిని హాస్పటల్ యాజమాన్యం వారు హైదారాబాద్ లోని శంకర హాస్పటల్ కి బస్ లో తీసుకొని వెళ్లి ఫ్రీ గా కంటి ఆపరేషన్ చెపించడం జరుగుతుందిఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ స్థానిక పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డి ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి నర్సంపేట కో ఆర్డినేటర్ పాలడుగుల శివ నెక్కొండ కో ఆర్డినేటర్ కొమ్మలు ప్రగతి సేవా సమితి రీజినల్ కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న ఫైనాన్స్ మేనేజర్ బరిగేల రాజ్ కుమార్ మరియు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్కులు వితరణ






**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి20,(తరంగాలు):**
మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 33 మంది విద్యార్థినీ విద్యార్థులకు వి జి ఎస్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను చైత్ర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెల్లంకొండ సునీత కృష్ణారెడ్డి కుమారుడు శశిధర్ రెడ్డి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు 10000 రూపాయల ఆర్థిక సహాయంతో ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందించడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మా పాఠశాలకు ఇ లాంటి ఆర్థిక సహాయం ఎల్లప్పుడు అందించాలని సునీత కృష్ణారెడ్డిని, శశిధర్ రెడ్డి వారి కుటుంబము ఆయుర్ ఆరోగ్యాలతో ఆ దేవుడు ఎల్లవేళలా కాచి కాపాడాలని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరహాత్ కౌసర్ బెల్లంకొండ సునీత,కృష్ణారెడ్డి, గాదెపాక భాస్కర్, ఉపాధ్యాయ బృందం వెంకటపతి, వెంకటేశ్వర్ రెడ్డి,రాజేందర్, కిరణ్ కుమార్,దిలీప్ కుమార్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసముద్రం లో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు



**కేసముద్రం, ఫిబ్రవరి 20, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో గురువారం విద్యుత్ శాఖ డి ఈ విజయ్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వినియోగదారులకు పలు సూచనలు చేశారు.విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలు,తడి చేతులతో మోటార్ స్టాటర్ ఆన్ చేయుట,బట్టలు అరవేయుటకు జే ఈ వైర్ (ఇనుప ) వాడకుండా ప్లాస్టిక్ తాడు వాడాలని సూచించారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు జరిగితే వాటిని ఏ విధంగా నియంత్రించొచ్చు అనే అంశాలను వివరించడం జరిగింది.విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వలన 15% విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు.ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ఫార్మర్ల మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు.విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకొని మిడిల్ పోల్స్,ఓవర్ లోడ్ ట్రాన్స్ఫర్మర్స్ వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు విధ్యుత్ వినియోగించుకోవాలి కానీ దుర్వినియోగం చేయకూడదని తెలిపారు.రైతులకు ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రానికి సుమారు ఒకరోజు 300 రూపాయల విద్యుత్తును ఉచితంగా అందిస్తుందని తెలిపారు.మోటార్లకు,స్టార్టర్లకు ఎర్త్ ఏ విధంగా ఇవ్వాలని డి ఈ విజయ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజు,సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంపాక్స్ పెన్నుల బహూకరణ



**గణపురం ఫిబ్రవరి 20(తరంగాలు):** మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీరనేని రామ్ చరణ్ జ్ఞాపకార్థం గురువారం కంపాస్ బాక్సులు పెన్నులను 70 మంది 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీర నేని రణధీర్, పొద్దుల గణేష్, మొలుగురి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా కోట గుళ్లలో శ్రీరామ భజన మండలి భజనలు





**గణపురం, ఫిబ్రవరి 20(తరంగాలు):** ఈనెల 26 బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు భజనలు నిర్వహించనున్నారు. బుధవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయం అభిషేకం అనంతరం శ్రీరామ భజన మండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజనలు చేయనున్నారు. భజన కార్యక్రమం నిర్వహించే శ్రీరామ భజన మండలి సభ్యులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానం పలికింది.

# లింగ సమానత్వం, స్వదేశీ ప్రజలు, వలసదారుల హక్కులను ప్రోత్సహించాలి



**తొర్రూర్ ఫిబ్రవరి 20 తరంగాలు న్యూస్** ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనపరచడం జరిగింది. విజేతలైన ఎండి తస్లీమా ప్రధమ, లక్ష్మీ ప్రవళిక ద్వితీయ మరియు నర్మద తృతీయ బహుమతులు సమతా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వాడపల్లి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ మేనేజర్ రామకృష్ణ, హరీష్, మరియు ఆధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**గణపురం, గణపురం 20(తరంగాలు):** గణపురం మండలంలో పలు గ్రామాలల్లో, వివాహ వేడుకల మందిరాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో అడప లక్ష్మణ్ గారి కూతురు వివాహ వేడుకకు హాజరయ్యారు. గణపురం మండల కేంద్రంలో సంపంగి మొగిలి గారి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరయ్యారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నాం

**-మాజీ పిఏసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం ఫిబ్రవరి 20(తరంగాలు)** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని గణపురం మాజీ పిఏసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. భూపాలపల్లిలో బుధవారం జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి , కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు... మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బి ఆర్ ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# ఫిబ్రవరి 21న హమాలీ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి..

**తొర్రూర్ ఫిబ్రవరి 20 తరంగాలు న్యూస్** దేశవ్యాప్తంగా వివిధ వస్తువులను ఎగుమతులు దిగుమతులు చేస్తూ ప్రజల అవసరాలు తీర్చుతున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమైనారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాం పుల్లయ్యలు అన్నారు. ఫిబ్రవరి 21న ఖమ్మం పట్టణంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలి వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నేడు తొర్రూరులో రిక్షా హామాలి వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు మంగళపెల్లి సాయిలు అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ హమాలీలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి వారందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల సందర్భంలో రకరకాల హామీలు ఇస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నీ చెత్తబుట్ట పాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఇల్లు లేని నిరుపేదలైన హమాలీలకు




ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాల సమగ్ర ఉపాధి కల్పన పథకం చట్టాన్ని తీసుకురావడంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అనేక వస్తువులు ప్రజల అవసరాలు తీర్చడానికి హమాలీల కష్టము శ్రమ ద్వారానే సాధ్యమవుతుందని అలాంటి వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పాలకులపై పోరాటాలను తీవ్రతరం చేయనున్నామని తెలిపారు. ఫిబ్రవరి 21న ఖమ్మం పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర 3వ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కార్మిక ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక ఉద్యమాలను పోరాటాలను రూపకల్పన చేయనున్నామని అన్నారు. హమాలీ కార్మికులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. యూనియన్ ఉపాధ్యక్షుడు యాకయ్య, కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య,చంద్రయ్య,శ్రీనివాస్ విజయ్, సోమయ్య, శ్రీను వెంకన్న తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మన యొక్క సామర్థ్యం నిరూపించుకోవాలి**
**-పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు సహకరిస్తున్న మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థకు ప్రత్యేక అభినందనలు**
**-విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది**
**-ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం :** బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి,మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ,పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని,ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని,కొందరు పేదరికం లో ఉంటారని,వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక,కులం,మతం,ప్రాంతం,చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని,అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి







చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని,ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వికులకు దొరకని అవకాశం మనకు లభించిందని,మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా,సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని,ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని,ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని,మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్,భరత్ కుమార్, రాణి,శ్రీనివాస్,కిరణ్,మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు,మేనేజర్ రామారావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం





**-జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**
**-పెండింగ్ లో ఉన్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు**
**-అటవీ మంటల నియంత్రణకు రైతులు సహకరించాలి**
**-ఉపాధి హామీ క్రింద పి.టి,ఫార్మ్ పౌండ్ నిర్మాణానికి ప్రతిపాదన**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం:**
రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు.గురువారం జిల్లా అటవీ అధికారి సింగరేణి మండలం తౌసీబుడు గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ సంబంధిత సమస్యలు,అటవీ హక్కుల గుర్తింపు,రహదారి కనెక్టివిటీపై నిర్వహించిన బహిరంగ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీ భూముల ఆక్రమణలకు సంబంధించి వివాదాలు,ఆందోళనలు,వ్యవసాయ క్షేత్రాలకు,మార్కెట్ కు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ఆవశ్యకత,ఆహారం,నీటి కోసం వ్యవసాయ భూముల వైపు వస్తున్న వన్య ప్రాణులకు సంబంధించిన సమస్యలు,కోతుల బెడదపై రైతులు సమస్యలను లేవనెత్తారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిదార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ...అడవుల్లో మంటలు చెలరేగడం,అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు తగ్గిపోవడంతో కోతులు వ్యవసాయ భూమి వైపు వస్తున్నాయని,రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సరిహద్దు వివాదాలను,రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖల సమావేశంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కందకం తవ్వి అటవీ, ఆర్.ఓ.ఎఫ్.ఆర్.భూములకు స్పష్టంగా సరిహద్దు ఏర్పాటు చేస్తామని, వన్య ప్రాణులను అడవికి పరిమితం చేసేందుకు పండ్ల చెట్లను, గచ్చకాయను నాటడం జరుగుతుందని,ట్రెంచ్ ఎస్ఎంసి కొలతగా కూడా పని చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ క్రింద పి.టి,ఫార్మ్ పౌండ్ నిర్మాణానికి ప్రతిపాదించాలని, అటవీ మంటలను ఆపడానికి సమాచార నెట్వర్క్ నిర్మిస్తున్నామని,దీనికి రైతులు సహకరించాలని జిల్లా అటవీ అధికారి కోరారు.టి.జి.ఎఫ్.డి.సి. నిధుల క్రింద మొబైల్ హాస్పిటల్ ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. అడవిలో మైదాన ప్రాంతంలో మంకీ కోర్ట్ ప్లాంటేషన్ చేస్తామని,రైతులకు సౌర శక్తితో నడిచే బోర్ వెల్ లను అందించడానికి ఐటిడిఏ మద్దతు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశం ద్వారా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవడానికి,అటవీ అధికారులపై స్థానిక సమాజం నమ్మకం పెంచుకోవడానికి వీలు కల్పించిందని,రైతుల జీవనోపాధికి భరోసా నిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి రైతులు తమ సహకారం అందించాలని జిల్లా అటవీ అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డివో మంజుల,అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలను బలహీన పరిస్తే ప్రభుత్వాలు కూలడం ఖాయం

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం రోజున పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బుధవారం రోజు కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు తెలంగాణకు ఇప్పుడున్న ప్రభుత్వంలో అన్ని విధాల వెనకబడ్డది అభివృద్ధి విషయంలో కానీ ఏ విధంగా చూసినా గత టిఆర్ఎస్ గవర్నమెంట్ ప్రభుత్వమే పనిచేసింది అని చెప్పుకొచ్చారు. ఇకనుండి పార్టీ పునర్ వైభవానికి సాయి శక్తుల పార్టీ కార్యకర్తలు యువకులు పనిచేయాలని వారు సూచించారు మరియు యువతకు మహిళలకు పెద్దపీట బిఆర్ఎస్ పార్టీలో అవకాశముంటుందని కెసిఆర్ చెప్పారు. పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరపాలని వారు అందరికీ దిశ నిర్దేశం చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది.కెసిఆర్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు మరియు కుల వృత్తులకు తగిన ప్రోత్సాహం లభించేది. బలహీనవర్గాలను బలహీనపరిస్తే ప్రభుత్వాలు కూలడం ఖాయం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడలకు బయలుదేరిన జిల్లా కబడ్డీ క్రీడాకారులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
వికారాబాద్ పట్టణంలో ఈనెల 20 నుండి 23 వరకు జరుగు 34వ రాష్ట్ర కబడి పోటీలకు యాదాద్రి భువనగిరి, సబ్ జూనియర్ బాల బాలికల జట్లు ఆలేరు నుండి వికారాబాద్ కు బయలుదేరినాయి.ఇట్టి క్రీడాకారులకు స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో క్రీడాకారులకు వీడ్కోలు జరిగింది. క్రీడాకారులకు సైదాపురం గ్రామానికి చెందిన వారు పులేపాక అశోక్ దుస్తులు , రవాణా ఖర్చులు కనుకుల సిద్ధారెడ్డి అందజేశారు.దాతలకు, అతిథులకు, క్రీడాకారులకు కోచ్ మేనేజర్లకు, జిల్లా కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య , కోశాధికారి గంధమాల కుమార్ అభినందనలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాదాస్ జోసఫ్, కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చిందం విజయ్,పూల చంద్రకుమార్, యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు అనీఫ్, పిడి వరలక్ష్మి, బాలికల కోచ్ సాత్విక, మాజీ ఎంపిటిసి ఆనంద్ మరియు బలరాం ,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలపై సీలింగ్ విధించడం సరికాదు

**-ఉచితాలు ఇవ్వడం ప్రభుత్వ సహకారం మాత్రమే**
**-కానీ ప్రభుత్వ బకాయిలు ఉద్యోగస్తుల కష్టార్జితం**
**-అవి సకాలంలో ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత**
**-తిరోగమనంలో ప్రభుత్వ ఆలోచన**
**-ఉచితాలు నిరుపేదలకు మాత్రమే అందేలా పున సమీక్ష అవసరం**
**-రాష్ట్ర ఖజానా పరిపుష్టికి ఇదే ఆర్థిక మంత్రం**
**-బకాయిల చెల్లింపు పై ప్రభుత్వం విధించిన సీలింగ్ తక్షణమే ఎత్తివేయాలి**
**-తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు**
**-గుండు సురేందర్ డిమాండ్**



**కేసముద్రం, ఫిబ్రవరి20, (తరంగాలు)**
ప్రభుత్వం ప్రతి నెల ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు వెయ్యి కోట్లు ఉంటుందని,కానీ 300 కోట్ల కంటే ఎక్కువ ఇవ్వరాదని సీలింగ్ విధిస్తూ ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయడం సరికాదని,తక్షణమే సీలింగ్ ఎత్తివేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు.గురువారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్ సొమ్ము గాని,పదవీ విరమణ ప్రయోజనాలు కానీ వారి కష్టార్జితమని అన్నారు. వాటిని సకాలంలో పొందడం వారి హక్కని,వారిని చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని వివరించారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లోటును సాకుగా చూపించి, సీలింగ్ విధించి సకాలంలో అందజేయకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. ఓట్ల కోసం కోసం అడగని వారికి ఉచితాలు ప్రకటించి సతమతం కావడం, ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టడం ఎందుకని విమర్శించారు. వృద్ధులకు, అర్హత కలిగిన నిస్సహాయ స్థితిలో ఉన్న వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని,ఉచిత బస్సు ప్రయాణంలో అందరికీ కాకుండా తెల్ల రేషన్ కార్డు గల మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని,రైతు భరోసా లాంటి పథకాలలో తెల్ల రేషన్ కార్డు గల పేద రైతులకు పెట్టుబడి సహాయం ఇస్తూ,గిట్టుబాటు ధర కల్పించినట్లయితే అది అందరికీ ప్రయోజన కారిగా ఉండేదని,రాష్ట్ర ఖజానాకు కూడా గండి పడేది కాదని అన్నారు.ఇలా ఉచితాలు ఇస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల కష్టార్జితాన్ని సకాలంలో ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసమా అని ప్రశ్నించారు.డిఏలు,పిఆర్సీ ఇంకా పెండింగ్ లో ఉన్నాగాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకున్న ఉద్యోగ వర్గాలకు కనీసం వారి సొమ్ము వారికి ఇవ్వడానికి కూడా సీలింగ్ విధించడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు 300 రూపాయల కోట్ల రూపాయల సీలింగ్ ఎత్తివేసి పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు,కార్యదర్శి వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్, నాగరాజు, నరసింహస్వామి, సురేష్ కుమార్,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)లో ఉపాధ్యాయులు ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆత్మకూరు(ఎం)మండలంలో ఉపాధ్యాయుల ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఉపాధ్యాయులు ప్రమోషన్లు బదిలీలు, పండిట్ ,పి. యి. టి అప్గ్రేడేషన్ , లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్, టెట్, ఎంఇఓలుగా ఇప్పిచ్చిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మా మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తామని ప్రతి ఓటరు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాతి మల్లేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచి రెడ్డి కర్ణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కాల్య శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆటో యూనియన్ స్వామివారికి మొక్కులు చెల్లింపు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గురువారం రోజుతో యాదగిరికొండపైకి ఆటోలను అనుమతించి సంవత్సరకాలం పూర్తయినందున కొండపైకి ఆటోలు నడుపుతున్న ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఆటో యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో కొండపైకి ఆటోలు అనుమతించి 300 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట నిలబెట్టుకొని ఆటోలను కొండపైకి అనుమతించి కూడా సంవత్సర కాలం పూర్తయినందున ఎమ్మెల్యేకి (ఐలన్నకి) కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు గుండు సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్లా శంకర్, మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపిటిసి సాదునేని మధుకర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, ఆర్టిఏ మెంబర్ ఆకుల నరసింహ, టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్,స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి బిర్లా శంకర్ ఆటో యూనియన్ గౌర అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎమ్మెల్యే ఐలయ్యకి ఆ శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆటో డ్రైవర్లు కొమ్మ గాని సత్యం గౌడ్, అన్నం దాస్ విజయ్ మోహన్ నాయక్, మంగ్యా నాయక్, సురేష్ నాయక్, చియాబాయ్, రాజు, హరీష్, గోర్ల నరేష్, రంగ సంతోష్, జమాల్, రంగ శీను, తదితర ఆటో కార్మికులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సీఎంకి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి ఆహ్వానపత్రం అందచేత

**–అందచేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ లతో పాటు ఆలయ ఈవోభాస్కర్ రావు , అర్చకులు, జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి, ఫిబ్రవరి 23న నిర్వహించే స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందించారు.

## ఘనంగా పల్లెర్ల ప్రాధమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు టీచర్లుగా, కలెక్టర్ , డీఈవో, ఎంఈఓ హెచ్ఎం, ఎమ్మెల్యే, సర్పంచ్గా,విద్యార్థులు వివిధ రకాల హోదాలో ఒక్క రోజు అధికారులుగా వారి యొక్క విధులని సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు మేమోంటోలు బహుమతులుగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్య ,అమ్మ ఆధర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ , ఉపాధ్యాయులు మోహన్ కుమార్ ,వేణు,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మాసాయిపేటలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ర్యాలీ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ర్యాలీ తీసి ఘనంగా జయంతి కార్యక్రమం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, బిజెపి కార్యకర్తలు, ఏబీవీపీ, బజరంగల్, విశ్వహిందూ పరిషత్,తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీ సీఎంగా రేఖా గుప్తా

**ఆర్యవైశ్య ముద్దు బిడ్డకు అవకాశం కలిపించిన ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం**




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున ఢిల్లీ సీఎంగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు అవకాశం కల్పించిన భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలుపుతూ మోడీకి పాలాభిషేకము చేయడం జరిగింది.

# బాలల హక్కులు,బాల్య వివాహ చట్టాల పైన అవగాహనా సదస్సు

**నల్లబెల్లి / ఫిబ్రవరి 20 తరంగాలు :**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్రం లో గల (కే జీ బీ వీ) కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం చేపట్టంజరిగింది. ఈ అవగాహనా సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) వరంగల్ మరియు హనంకొండ షేర్ ఎన్జీవో కో – ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను పిల్లలకు తెలియచేప్పటం జరిగింది. నల్లబెల్లి ఎస్ హెచ్ ఓ గోవర్ధన్ మాట్లాడుతూ పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ఐ సి పి ఎస్ సుమన్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలి అని చెప్పారు. అంగన్వాడీ సూపర్ వైసర్ అరుణ మాట్లాడుతూ సమస్యలు వచ్చిన వెంటనే చైల్డ్







హెల్ప్ లైన్ నెంబర్ 1098,కానీ 100 గాని షేర్ ఎన్జీవో వారికి గాని కాల్ చేసి సమాచారం అందించాలని అవగాహనా కల్పించటం జరిగింది. కే జీ బీ వీ ప్రిన్సిపాల్ సునీత మేడం బాలల సంబంధించిన విషయాలు వివరించిన షేర్ ఎన్జీవో వారికి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యావపూర్ తండాను కలియతిరిగిన కలెక్టర్ హనుమంతరావు

**–పలు సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రజలు**

**–తక్షణమే పరిష్కరించాలని ఆయాశాఖల అధికారులకు ఆదేశాలు**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావపూర్ తండా గ్రామ పర్యటనకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో గ్రామంలో ఉదయం 6.30 గంటలకే సందర్శించడం జరిగినది. మొదటగా గ్రామ ప్రజలతో మాట్లాడుతున్నపుడు గ్రామంలో ఎక్కువగా కూరగాయలు, ఆకు కూరలు ఎక్కువగా పండించడం జరుగున్నది అని చెప్పగానే కలెక్టర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్గానిక్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డికి ఫోన్ చేసి రైతులకు సూచనలు చేయవలిదిగా కోరడం జరిగినది. ప్రజలు గ్రామంలో కరెంట్ సింగిల్ ఫేస్ వస్తున్నది చాలా ఇబ్బంది అవుతున్నది చెప్పగానే ఎలక్ట్రికల్ ఎస్ఈతో ఫోన్ లో మాట్లాడి సత్వరమే 25కేవీ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయమని చెప్పి, కాంట్రాక్టర్ తో కూడ ఫోన్ లో మాట్లాడి ట్రాన్సఫర్మార్ గద్దె గురువారం రోజు సాయంత్రం వరకు కట్టే విధముగా ఆదేశించారు. ప్రజలు గ్రామములో లారీల నుండి వీపరీతమైన దుమ్ము వస్తున్నది రోడ్డు సాంక్షన్ అయినది కానీ పనులు జరగడం లేదని చెప్పగానే వెంటనే కాజీపేట నుండి తుముకుంటా రోడ్ ను రోడ్లు మరియు భవనాల ఈఈతో మాట్లాడి రోడ్డు పనులు స్పీడప్ చేయవలిసిదిగా ఆదేశించారు. పానుగంటి





రాజు నాయక్ గత 2 సంవత్సరాలనుండి తహశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నాను అని చెప్పగానే తహశీల్దార్ తో మాట్లాడి వెంటనే గురువారం రోజు సాయంత్రం వరకు రైతు భూసమస్య పూర్తి చేసి రైతుకు ఫోన్ చేసి చెప్పవలిసినదిగా తహశీల్దార్ ని ఆదేశించారు. ప్రజలు స్కూల్ మూసివేయడం జరిగింది అని చెప్పగానే ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించండి అని చెప్పి వచ్చే విద్యా సంవత్సరంలో స్కూల్ ప్రారంభించి టీచర్స్ ను అలాట్ చేస్తామని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగినది. అలాగే గ్రామములో అందరు కలిసి తీర్మానం చేసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధముగా చూడాలని కోరడం జరిగినది. గ్రామములో హైమాక్స్ లైట్లు రావడం లేదు అని చెప్పగానే వెంటనే డి. పి. ఓ మరియు పంచాయతి సెక్రటరీతో మాట్లాడి సత్వరమే సాయంత్రం వరకు గ్రామములో లైట్లు వచ్చేలా చేసి ఫొటోస్ పెట్టమని చెప్పడం జరిగినది. గ్రామములో నల్ల కనెక్షన్ లేని మహిళా కలెక్టర్ తో తమ ఇంటికి నల్ల కనెక్షన్ లేదు అని చెప్పగానే వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి చెప్పి సాయంత్రం వరకు నల్లా కనెక్షన్ ఇచ్చి ఫొటోస్ పెట్టాలని ఆదేశించారు. గ్రామములో శానిటేషన్ మంచిగా చేయాలనీ ఎంపిఓని ఆదేశించారు. గ్రామములో సీనియర్ సిటిజన్ సాలమ్మా కోడలుతో మాట్లాడి సమస్య పరిష్కారం చేసి అన్ని వసతులు చూసుకోమని ఒక బెడ్ ఏర్పాటు చేయవలిసినదిగా మరియు లేదంటే మీ భూమి రద్దు చేస్తామని చెప్పడం జరిగినది. తుర్కపల్లి మండలము మాదాపూర్ స్కూల్ విజిట్ చేయగా 15 మంది విద్యార్థులు 2 టీచర్స్ ఉన్నారు. విద్యార్థుల సంఖ్య వచ్చే సంవత్సరంలో ఎక్కువ పెంచేలా చూడాలని హేడ్మాస్టర్ కి చెప్పడం జరిగినది.అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి పిల్లలకు పౌష్టిక ఆహారం మంచిగా అందించాలని చెప్పడం జరిగినది.గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారించటానికి కృషి చేసిన కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపిన యావపూర్ గ్రామ ప్రజలు.

# కృషి ఐటిఐలో మెగా జాబ్ మేళా

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ మరియు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ భువనగిరి వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా తేది: 22-02-2025 శనివారం రోజు నిర్వహించబడుతున్నదని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని అన్నారు. నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ విద్యార్హతలు టెన్త్ లేదా ఇంటర్ లేదా డిగ్రీ లేదా పీజీ మరియు బిటెక్ మరియు ఐటిఐ విద్యార్థులు అర్హులు కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని



ఆశిస్తున్నామని అన్నారు. తీసుకురావలసిన ధ్రువపత్రాలు (జిరాక్స్)ఎస్ఎస్సి మెమో, ఇంటర్ మెమో, బిటెక్ మెమో, పిజి మెమో, ఐటిఐ మెమో, రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్, రెజ్యూమ్ తీసుకురావలని తెలిపారు. ఇందులో ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నాయి. సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్: 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ సెల్ :9948556767, యాకుబ్ బాబా సెల్ : 8247825208, శ్రావణ్ రెడ్డి సెల్ : 9948607537 కాల్ చేసి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొనగలరని వారు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# మహబూబాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన

**-125 కోట్లతో 10. 5 కి.మీ. రింగురోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు,**
**-సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-మారనున్న మానుకోట రూపురేఖలు, తీరనున్న ట్రాఫిక్ కష్టాలు**
**-హర్షం వ్యక్తంచేస్తున్న నియోజకవర్గ ప్రజలు**
**-శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)
మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కృషితో ఔటర్ రింగురోడ్డు నిర్మాణం కానుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. 125కోట్ల వ్యయంతో 10.05కి.మీ. రోడ్డును నిర్మాణం జరగనుంది తెలిపారు. దినదినాభివృద్ది చెందుతున్న మానుకోట ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని . నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పనిచేస్తున్నారన్నారని హర్షం వ్యక్తంచేశారు. అందులో భాగంగా రింగురోడ్డు ఆవశ్యకతను వివరిస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృషికి తీసుకెళ్లిన విషయం విదితమే అన్నాడు. తెలంగాణలోనే వేగంగా వృద్ధిచెందుతూ ప్రముఖ వాణిజ్య, విద్యా,



పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న మానుకోటలో కొత్త రహదారుల నిర్మాణంపట్ల ఎమ్మెల్యే కృషిని ప్రజలు కొనియాడుతున్నారన్నాడు. గెలిచిన సంవత్సర కాలంలోనే 370కోట్ల నిధులతో మానుకోటను అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఘనత ప్రజానాయకుడు మురళీ నాయక్ దే అని అన్నాడు. నిరంతరం రాష్ట్ర మంత్రులూ, ముఖ్యమంత్రిని కలుస్తూ మానుకోట అభివృద్ధికై కొట్లాడి అత్యదిక నిధులు తెస్తున్న మురళీ నాయక్ నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నాడన్నాడు. వచ్చే నాలుగేండ్ల పాటు నియోజకవర్గాన్ని తెలంగాణ ఐకాన్ గా మార్చే విజన్ తో ముందుకెళ్తున్న మురళీ నాయక్ కు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నాడు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న మురళీ నాయక్ చరిత్రలో నిలిచిపోతాడన్నాడు. జరుగుతున్న అభివృద్ధిని చూస్తున్న జనం వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను తూడ్చిపెట్టేస్తారని ఆకాంక్షించారు.

# మహబూబాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

**-మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)
జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ లెక్చలర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తాము

**-ప్రవేట్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తం...**
**-ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్.**





మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)
నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మండలం హొటల్ పివిఆర్ లో ప్రైవేట్ లెక్చరర్ తో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..రేపు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అంతేకాకుండా ప్రైవేట్ లెక్చరర్స్ సమస్యలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందని గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల కాస్త ఆలస్యమైంది.ప్రైవేట్ లెక్చరర్ సమస్యను కూడా వీలైనంత త్వరలో తీరుస్తామని ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలో 55000 ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది కావున ప్రతి ఒక్కరూ సమయంతో తమ బాధ్యతగా ప్రజా ప్రభుత్వం లో భాగంగా ప్రైవేట్ లెక్చరర్స్ కూడా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించలని ఈ సందర్భంగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎమ్మెల్యే గారి వెంట నిజామాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ కుమార్, వెంకటరామిరెడ్డి, మాది చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ టౌన్ ఆల్ ఫోర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఇంచార్జ్ హరీష్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ప్రవేట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## నూతన సిఐని సన్మానించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి




చెన్నారావుపేట ఫిబ్రవరి 20 (తరంగాలు)
నూతన సీఐగా నెక్కొండ సర్కిల్ కి బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ శ్రీనివాస్ ను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల బోధన,ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)
రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు విద్యార్డులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్డుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు పారిశుద్ధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో సాంక్షన్



అయి ఉన్న పనులను ఏజెన్సీ వారితో మాట్లాడి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు 100% హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు రాత్రి వేళల్లో బస చేసి విద్యార్థుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విని, వారితో మాట్లాడి వారి ఆరోగ్యంపై వివరాలను కనుగొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం



చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కచ్చితంగా హాస్టల్లో ఉండి విద్యార్థులను ఉదయం 5 గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డిఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డి హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

# నవనాధ సిద్ధేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)**
ఆర్మూర్ లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి డా"భూక్యా మురళి నాయక్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గంలో సిద్దుల గుట్ట నవనాధా సిద్దేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయంలోని కోనేటి వద్దకు వెళ్లి స్వయంగా కోనేటి లోని నీరుని చేతాడుతో చేదుకొని తాగి గంగమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు.అన్ని సీజన్లో కూడా కోనేటిలో నీరు పుష్కలంగా ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ కు పూజారులు ఆ భావి యొక్క మహత్యం వివరించారు.స్వయంభు గా వెలిసిన సిద్దుల స్వామిని దర్శించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోయినా ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తున్న ప్రభుత్వానికి నవనాధ సిద్ధేశ్వర స్వామి వారి ఆశీస్సులు కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా "మురళి నాయక్ వెంట నిజామాబాద్ జిల్లా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు...

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 20,(తరంగాలు):**
మండలంలోని (జి) తమ్మడపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మారేపల్లి కుమార్ తమ్ముడు మాజీ ఎంపీటీసీ మారేపల్లి మధుకర్ మరణించగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తమ్మడపల్లి గ్రామానికి వెళ్లి మధుకర్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్న్ షిప్ నకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానం

**ఎంపికైన వారికు నెలవారీ భత్యం**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)**
ఇంటర్న్ షిప్ పథకం కింద నెలవారీ భత్యాన్ని అందించడానికి అర్హులైన విద్యార్థుల నుండి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.ఈ మేరకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రింత్వ శాఖ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశకు నోటిఫికేషన్ వెల్లడించింది. 21 నుండి 24 ఎల్ల లోపు వారు మార్చి 11 లోపు pminternship.mca.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.ఈ ఇంటర్న్ షిప్ కు ఎంపికైన విద్యార్దులకు ఏడాదిపాటు నెలకు రూ.5 వేల చొప్పున, ఒక్కసారి సాయం కింద రూ.6 వేలు అందజేస్తారు. 12 నెలల వ్యవదిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని, దరఖాస్తుదారుల కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదని ఎస్.ఎస్.సి ఇంటర్, ఐ.టి.ఐ పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ కలిగి ఉండి కుటంబ ఆదాయం రూ. 8 లక్షలలోపు ఉండాలని, యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇదో సువర్ణావకాశం అని పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 1800 11 6090 టోల్ ఫ్రీ నెంబర్ లో లేదా pminternship.mca,gov.in ని సందర్శించాలని పేర్కొన్నారు.

# పౌరులు ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో ఉండాలి.

**-నెక్కొండ సీఐ శ్రీనివాస్.**
**-పౌరులు ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో ఉండాలని నెక్కొండ సిఐ శ్రీనివాస్ అన్నారు.**





**చెన్నారావుపేట ఫిబ్రవరి 20 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి కోనాపురంగ్రామంలో ఎస్సై రాజేష్ రెడ్డి అధ్యక్షతన సమాజంలో పౌరుల బాధ్యత అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో యువత మద్యానికి, గంజాయి కి బానిసలై వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు వారిపై శ్రద్ధ చూచాలని వారు అన్నారు, గ్రామాలలో భూ తగాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొడవల వల్ల కుటుంబాలు నష్టపోతాయే తప్ప మరి ఏమి ఉండదని ఆయన అన్నారు, భూతగాదాలు సమరసంగా కూర్చొని పరిష్కరించుకుంటే ఇరువురికి మంచిదని ఆయన అన్నారు, మహిళలపై రోజురోజుకు అగత్యాలు పెరుగుతున్నాయని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు, గ్రామాలలో బహిరంగంగా మద్యం సేవించడం గాని, అసంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ నాయకులు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి .పెరుమాళ్ళ మల్లారెడ్డి. బి. ఆర్.ఎస్ . మాజీ సర్పంచి పెరుమాళ్ళ శ్రీధర్ రెడ్డి .బల్లాగురి నరేందర్ రెడ్డి. అందే వెంకట్ రాములు. కాసాని రమేష్. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి

**-అర్హత లేని వ్యక్తులతో ల్యాబ్ మరియ మెడికల్ షాపులు నడిపిస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయాలి.**
**-రికార్డులు మెయింటెన్ చేయని ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలి.**
**-లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ను కోరిన,బోడ రమేష్ నాయక్.**
**-ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించిన తర్వాత ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించకుండా టెస్టుల పేరుతో, సర్జరీల పేరుతో లక్షల రూపాయలలో అధిక డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. అయినా కూడా ప్రజలు జీవితం పై ఆశ తోటి తమకున్న ఆస్తులను అమ్ముకుని ఆసుపత్రి యాజమాన్యం వారు అడిగినంత డబ్బులు చెల్లిస్తున్నారు. అయినా కూడా వాటికి సంబంధించిన రికార్డులను మెయింటైన్ చేయడం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులలో ధరల పట్టికలు ఉండవు, సరియైన మిషనరీలు ఉండవు, సరియైన మౌలిక సదుపాయాలు ఉండవు, పార్కింగ్ ఉండదు. అనుభవం లేని వారితో ల్యాబ్ లను నడిపిస్తున్నారు. అర్హత లేని వారితోటి మెడికల్ షాపులను నిర్వహిస్తున్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలు ఉన్నా కూడా స్థానికంగా జిల్లా కేంద్రంలో ఉండే జిల్లా ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని ఆయుష్ ఆసుపత్రి (బంధం చెరువు) లో ఆస్పత్రి ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటివరకు రికార్డులను మెయింటెన్ చేయడం లేదు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకుంటే ఇప్పటివరకు ఆ హాస్పిటల్ నుండి అప్రూవల్ చేయడం లేదు. అమాయక గిరిజనులను గత ఆరు నెలల నుండి ఆసుపత్రి చుట్టూ తిప్పించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కారణంగా సంబంధిత వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఆలస్యం అవుతుంది. ఇటువంటి ఆస్పత్రులపై పర్యవేక్షణ చేసి ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ లపై చర్యలు తీసుకుని రికార్డులు మెయింటైన్ చేయను ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ ను పాఠశాలలు సమర్థవంతంగా వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలను పాటించాలి**
**-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థుల - ప్రముఖ విద్యా సంస్థలతో అనుసంధానం చేయడం హనుమకొండ జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు నిధుల రూపంలో విస్తృత అవకాశాలు వస్తున్నాయి. జిల్లాలోని 19 పాఠశాలలకు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ పథకం కింద 13 పాఠశాలలకు 20వేల రూపాయల చొప్పున ఆరు పాఠశాలలకు 35 వేల రూపాయల చొప్పున నిధులు మంజూరు కావడం జరిగింది.అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిధులు పొందిన పాఠశాలలను ఎన్ఐటి వరంగల్ తో అనుసంధానం చేయడం జరిగింది.ప్రాథమిక పాఠశాలలను మాత్రం అదే మండలంలోని ఒక ఉన్నత విద్యా సంస్థ/పాఠశాల సందర్శించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు దగ్గరలో ఉన్నటువంటి ఉన్నత విద్యాసంస్థల తోటి లేదా ఉన్నత పాఠశాలల తోటి అనుసంధానము చేస్తూ అక్కడి విద్యాసంస్థలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి,అలాగే అక్కడ చదువుతున్న విద్యార్థులతో భాగస్వామ్యం పెంచడానికి,విద్యార్థులలో స్ఫూర్తిని నింపడానికి రెండు విద్యాసంస్థలను అనుసంధానం చేయడమే

**పాఠశాల జంటీకరణ లేదా ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్**

జిల్లాలో గుర్తించబడిన పీఎం శ్రీ పాఠశాలల విద్య విద్యార్థులను ఈనెల 20, 21వ తేదీలో ఎన్ఐటి వరంగల్ తో పాటు రీజనల్ సైన్ సెంటర్,కాకతీయ జులాజికల్ పార్క్,వేయి స్తంభాల గుడిని సందర్శింప చేయనున్నారు. విద్యార్థులకు రవాణా సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు బోధన భోజన సదుపాయాన్ని కూడా ఎన్ఐటి వరంగల్లో కల్పిస్తున్నారు. ఇట్టి కార్యక్రమములో ఎన్ఐటి విద్యాసంస్థల ప్రొఫెసర్లతోపాటుగా అక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రస్తుతం ఎన్ఐటిలో చదువుతున్న విద్యార్థుల తోటి పాఠశాలల విద్యార్థులకు ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించినప్పుడు విద్యార్థులకు ఎన్ఐటి వరంగల్ లో గల అవకాశాలను తెలపటం మాత్రమే కాకుండా అక్కడే సైన్స్ ల్యాబ్ లను, వర్కుషాపులను, ఆడిటోరియంను, తరగతి గదులను అన్నింటినీ సందర్శించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు ఉపయోగించుకునేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషిచేసి విద్యార్థులలో స్ఫూర్తిని నింపాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ బోయినపల్లి మహేష్ వ్యవహరిస్తున్నారు.


తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# 40 ఏండ్ల పాలనలో ప్రజలకు ఏం చేసిండ్లో చెప్పాలే...

**-ఓట్లు వేసి ప్రజల గురించి ఆలోచన చేయరా**
**-విదేశాల్లోనే మీ పరిశ్రమలు...ఇండస్ట్రీలా**
**-మీ పదవులు చూసి మేము మురిసిపోవుడా**
**-డీఎస్సార్ ఇండస్ట్రీలు మంథనిలో ఏర్పాటు చేయాలే**
**-మంథని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బహిరంగ లేఖ**

**తరంగాలు ప్రతినిధి/మంథని**
మంథని నియోజకవర్గ ప్రజలు 40 ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇస్తే మీ పాలనలో ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు.మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నాయకునిగా,మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గ ప్రజల తరుపున బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల కుటంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు ఎనిమిది సార్లు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు.మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిష్టర్ అయ్యారని,ఐటీ మినిష్టర్‌తో మంథని ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బావిస్తే కనీసం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూడా చేయడం



లేదన్నారు.ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐ లతో సమావేశం ఏర్పాటు చేసి పుట్టిన గడ్డకు మేలు చేయాలని కోరారని,అయితే 40 ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు.కనీసం ధన్వాడ గ్రామంలోని ఒక్క బేంచీ అయినా వేయించారా అని ఆయన ప్రశ్నించారు.పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు,ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని అన్నారు.ఒక నియోజకవర్గంలో ఒక కుటుంబం 40 ఏండ్లు పాలిస్తే ఆ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని,పరిశ్రమలు, ఇండస్ట్రీలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు మెరుపడుతాయని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఉందన్నారు.కేవలం మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు.తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని,కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు.మంథని ఎమ్మెల్యే,అయన తమ్ముని పేరిట ఆరు కంపనీలో డీ ఎస్ ఆర్ సొల్యూషన్స్,డిటాస్ ల్యాబ్స్, డిటాస్ ఇన్ఫ్రా, స్పైరో ఇన్‌ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్ డాటా ఫార్మిక్స్‌లలో మంథని నియోజకవర్గం నుండి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు.బెల్లంపల్లి లాంటి మారుమూల నియోజకవర్గానికి చెందిన ఓ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయి పుట్టిన గడ్డపై మమకారంతో రెండు సాఫ్ట్‌వేర్ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తుంటే స్వయంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు కల్గిన మంథని ఎమ్మెల్యే కుటుంబం మాత్రం మంథని పై మమకారం చూపడం లేదన్నారు.ముఖ్యంగా నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస పార్టీకి మెజార్టీ ఇస్తుందని,అలాంటి కాటారం మండలాన్ని సైతం విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యేను లేఖ ద్వారా కోరడం జరుగుతుందని, ఇప్పటికైనా మంథని నియోజకవర్గంలోని మంథనిలో ఒకటి,కాటారంలో ఒకటి ఐటీ కంపనీ,రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలన్నారు.

# ట్రంపు చర్యలను,మోడీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**-భారతీయులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించండి**
**-పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృధ్వి,ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ దోపిడి దారులుగా, దొంగలుగా చిత్రీకరించి, అక్రమంగా బందించి,దేశం సరిహద్దులు దాటిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గ పూరిత దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావులు కోరారు.కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అమెరికాలో భారతీయుల పట్ల డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను,భారతీయులకు అవమానం జరిగినా స్పందించకుండా నోరు మెదపని మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంపాటి పృధ్వి,బి.నరసింహరావులు మాట్లాడుతూ అమెరికా లాంటి అగ్ర రాజ్యాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు పేద దేశాలపై బలవంతంగా రుద్దడం




వలన వివిధ దేశాలలో వలసలు పెరిగాయని, ఇలాంటి వలసలతోనే ప్రపంచ ఆర్థిక శక్తిగా అగ్రరాజ్యంగా ఎదిగిన అమెరికా నేడు కుటిల ప్రయోజనాల కోసం వివిధ దేశాల పౌరులను,భారతీయులను అక్రమ వలసదారులంటూ మెడబట్టి గెంటివేయడం హేయమైన చర్య అని అన్నారు.విద్యా,ప్రయివేటు ఉద్యోగ,ఉపాధి,అవకాశాలకై అమెరికా వెళ్ళిన వివిధ దేశాల పౌరుల జీవితాలు,వారి కుటుంబాలు తలకాయలేని ట్రంప్ చర్యల వలన నేడు ప్రశ్నార్ధకంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అమెరికా ప్రభుత్వానికి ఏమాత్రం నీతీ, నిజాయితీ ఉన్న ప్రపంచంలోని వివిధ దేశాలతో చేసుకున్న ఒప్పందాలను,వ్యాపార లావదేవీలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం డోనాల్డ్ ట్రంప్ పట్ల గుడ్డి విశ్వాసాన్ని విడనాడి,భారతీయ విద్యార్థులపై ట్రంప్ సాగిస్తున్న దుశ్చర్యలను ఖండించి, భారతీయులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రక్షణ చర్యలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు.రాష్ట్రనాయకులు కావ్య,పి.అనూష,కె యు కన్వీనర్ బాలు,నాయకులు శ్రీజ,సాధన, భానుప్రియ, హర్షిత, చందన,అంజు, కుమార్,ఉమేష్,గణేష్, వంశీ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన

**-హెడ్ కానిస్టేబుల్ జయరాజ్**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
మడికొండ ప్రభుత్వ పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ దీవెనలు,శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అందరికీ ఆల్ ద బెస్ట్ చెపుతూ మడికొండ ప్రభుత్వ పాఠశాల నందు 50 కి పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు వారికి ప్రోత్సాహకరంగా ఉంటుందని పేద విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ క్రింద ఆల్ ఇన్ వన్ ఇంగ్లీష్ మీడియం పుస్తకమును అందించడం



జరిగింది అదేవిధంగా దాతలు ముందుకు వచ్చి మరికొన్ని పుస్తకములు అందించవలసినదిగా జయరాజ్ కోరారు.ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్నటువంటి జి జయరాజు ,స్కూల్ హెడ్మాస్టర్ స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# జాతీయ సెమినార్ కు ముఖ్య ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు,సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ను ఆహ్వానించినట్లు కె యు రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు.గురువారం హైదరాబాదులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ వద్దకు వెళ్లి ఆహ్వాన బ్రోచర్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి.హర గోపాల్ తప్పకుండా జాతీయ సెమినార్ కు హాజరవుతానని తెలిపారని డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు.ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ,డాక్టర్ వాడపల్లి నాగరాజు,రీసెర్చ్ స్కాలర్స్ అంకెళ్ల శంకర్,కలిపికొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొండపల్లి లక్ష్మి నియామకం.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తరంగాలు)**
బయ్యారం మండలంలో మహిళ కాంగ్రెస్ విభాగంలో గత దశాబ్ద కాలం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీయే ప్రాణముగా పని చేస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గా రాష్ట మహిళా అధ్యక్షురాలు సునీత రావ్ చేతుల మీదుగా ఆర్డర్ కాపీ తీసుకుంటున్న కొండపల్లి లక్ష్మీ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యతనిచ్చిన మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావ్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ఇల్లందు నియిజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎంపీ పోరిక బాలరామ్ నాయక్. కొండపల్లి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమీనాబాద్ పాఠశాలను సందర్శించిన ఇంటర్నల్ టీం సభ్యులు

**పదవ తరగతి విద్యార్థుల రికార్డు పరిశీలన**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 20 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో ఈరోజు పదవ తరగతి విద్యార్థుల రికార్డు పరిశీలనను చేయడం జరిగింది. పరిశీలన భాగంగా విద్యార్థుల యొక్క ప్రాజెక్టు వర్క్ మరియు రికార్డులను పరిశీలన చేయడం జరిగింది. అన్ని సబ్జెక్టు సంబంధించిన విషయాల గురించి ఉపాధ్యాయులకు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ ప్యానల్ టీంలో పాపాయిపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి ప్రభాకర్ రావు ప్యానల్ టీం సభ్యులు కృష్ణమూర్తి నల్ల తీగల యాకయ్య అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ జ్యోతి పదవ తరగతి సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోండు బానేష్**



**తరంగాలు ప్రతినిధి/మంచిర్యాల**
మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో 20 ఫిబ్రవరి 2025 న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని ఆ భూమి వారికి జీవన ఆధారమని చెట్టు,పుట్ట,రాయి,రప్ప గుట్టలు కష్టపడి సాగులోకి తెచ్చుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ఇంతవరకు ఆ ఊసే లేదని రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే సమర్థవంతంగా నిర్వహించి ప్రతి వారికి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేయాలని ఫారెస్ట్ అధికారులు సర్వే పారదర్శకంగా సర్వే నిర్వహించి పేద ప్రజలకు న్యాయం జరిగేటట్లు కృషి చేయాలని సర్వేలు అక్రమాలు జరిగితే సహించమని పేద రైతులకు న్యాయం జరిగే వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో దుర్గం ఓంకార్ రైతు సంఘం గ్రామ అధ్యక్షులు,దుర్గం రాజేష్ రైతు సంఘం గ్రామ కార్యదర్శి,మల్లయ్య,బాపు,ముంజం బక్కయ్య,చప్పిడి భీమయ్య,ఇప్ప భీమక్క,జాడి పోశం,దుర్గం భీమయ్య,జాడి దేవక్క,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రముఖ హీరో గోపీచంద్ ప్రత్యేక పూజలు



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ప్రముఖ తెలుగు చిత్ర హీరో గోపీచంద్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గోపీచంద్ కు ఆలయ సహాయ కమీషనర్,ఈ.ఓ శేషుభారతి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం టి.ఎన్.జి.ఓ భాగ్యనగర్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ సొసైటీ పాలకవర్గంతో కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ హనుమకొండ అధ్యక్షులు ఆకుల రాజేందర్,సెక్రెటరీ బైరి సోమయ్య,టి.ఎన్.జి.ఓ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్



**నర్సింహులపేట,ఫిబ్రవరి 20 తరంగాలు**
మండలంలోని రామన్న గూడెం గ్రామంలో ఇటీవల చేపల వేటకు వెళ్లి దుండి ఉప్పలయ్య మరణించగా వారి కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు పరామర్శించి ఎల్లవేళలా యూత్ అసోసియేషన్ అండగా ఉంటుందని 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు కుదుర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు నజీర్, రంజాన్, లింగయ్య, జోగి రాము, సర్వేష్, గుడుగు యాకన్న, సుఫి, దుండి యా కన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్-నల్గొండ-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు పెరుగుతున్న మద్దతు





**-ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కీలక ప్రకటన**
**-వందశాతం గెలుస్తా.. ఉపాధ్యాయులు, అధ్యాపకులే భరోసా ఇస్తున్నారు :ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్**
**-సంపూర్ణ మద్దతు తెలిపిన టీజీఏఆర్ఐఈఏ**
**-సుందర్ రాజ్ యాదవ్ కు మద్దతునిస్తూ ఉమ్మడి ప్రకటన చేసిన ఆల్ రెసిడెన్షియల్ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు**

**హనుమకొండ/ ఫిబ్రవరి 20 తరంగాలు:**
ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారి అభిమానం, మాటలు వింటుంటే గెలుపుపై వంద శాతం ధీమా వచ్చింది.. దమ్మున్న లీడర్ వచ్చిండని, ఇన్నాళ్లు ఎవరెవరి కోసమో పని చేశామని, ఇప్పుడు మా కోసం కొట్లాడే మీ కోసం తప్పకుండా పని చేస్తామని , కడుపులో పెట్టుకొని గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్. సుందర్ రాజ్ యాదవ్ చెప్పారు. తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ మేరకు ఎస్ బి హెచ్ కాలనీలోని సుందర్ రాజ్ యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మూడు జిల్లాల్లో చేస్తున్న తన ప్రచారానికి ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు.మా సమస్యలపై కొట్లాడేందుకు అడుగు వేసిన మీరు.. మండలికి వెళ్లాల్సిందేనని చెబుతున్నారన్నారు. విద్యావ్యవస్థ ఇబ్బందుల్లో ఉందని, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. గురుకుల్లో పని చేసే అధ్యాపకులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు వచ్చేలా చూస్తానని తెలిపారు. టీచర్ల ఇతర పనులతో సతమతమవుతున్నారని, వారు ప్రశాంతంగా విద్య చెప్పేలా వారి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గురుకులాల్లో నెలకొన్న అన్ని సమస్యలు నెరవేరుస్తానని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడుతానని, మెరుగైన పెన్షన్ స్కీం వచ్చేలా పోరాడుతానని చెప్పారు.

**భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం :టీజీఏఆర్ఐఈఏ అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్.సుందర్ రాజ్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు తమ టీజీఏఆర్ఐఈఏ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. సుందర్ రాజ్ యాదవ్ మండలిలో ఉండే తామే ఉన్నట్లుగా భావిస్తామని, ఆయన పని తీరుపై మాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గతంలో తాము ఉపాధ్యాయ సంఘాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన వారికి మద్దతు ఇచ్చామని, వారు గెలిచిన అనంతరం తమ సమస్యలపై ఏన్నాడూ నోరు మెదపలేదన్నారు. విద్యావేత్త, స్కూళ్ల అధినేత అయిన సుందర్ రాజ్ యాదవ్ తమ సమస్యలపై నిక్కచ్చిగా కొట్లాడుతారనే నమ్మకంతో ఆయనకు రానున్న ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, ఇది రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అందరి మాట అని చెప్పారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, గురుకులాల టీచర్లు పని ఒత్తిడి, వేతనాలు సరిగాలేక సతమతమవుతున్నారని, వీటి పరిష్కారానికి మండలిలో కొట్లాడే నాయకుడిగా సుందర్ రాజ్ యాదవ్ ను పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో (టీజీఏఆర్ఐఈఏ) ప్రధాన కార్యదర్శి ఎస్. గణేష్, ఆనంద్, షైన్ కుమార్ యాదవ్, పలు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**నాంపల్లి, తరంగాలు**
శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, ప్రజా సంక్షేమ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అలాగే రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ కింద 21వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేసిందన్నారు. భారతదేశ చరిత్రలో ఎవరు చేయలేదన్నారు. ఒక జిల్లాలో చూసినట్లయితే రెండు లక్షల 46 వేల మందికి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని అన్నారు. గడీల పాలన అంతమై ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు. ప్రజా సంక్షేమం పథకాలైన రైతు భరోసా,రైతు బీమా, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో



ఇప్పటికి అర్హులైన వారికి రూ.6 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ ఆరు పథకాలను అమలుపరచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. ప్రభుత్వం ప్రజల పట్ల ప్రజాపాలన కొనసాగిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. నిరుద్యోగులు రోడ్లెక్కకుండా వివిధ ప్రభుత్వ విభాగాల్లో ప్రభుత్వం 60వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగాలు కల్పించిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సమగ్ర కులగణన కుటుంబ సర్వే చేపట్టి పూర్తి చేసిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు, దామెర మాజీ సర్పంచ్ దామేర యాదగిరి, రాందాస్ తండా మాజీ సర్పంచ్ నీలా రవి నాయక్, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మండల యాదవ సంఘం నాయకులు పంగ కొండయ్య, కాంగ్రెస్ నాయకులు అన్నెపాక హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఆర్ ఆశయాలను సాధించాలి

**-వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**మిర్యాలగూడ తరంగాలు**
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎస్ ఆర్ ఆశయాలను సాదించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎన్ ఎస్ ఆర్ 6 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ ఆర్ అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన



చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ ఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, పోలేబొయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సి ఐ టియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిల, అరుణ, గోవర్దనా, లక్ష్మీ నారాయణ, రాంచంద్రు, మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ,తరంగాలు

హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఒరాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఎం రేవంత్‌రెడ్డి నా దేవుడు

పూజ గదిలో రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టుకున్న కుమారి ఆంటీ... వీడియో వైరల్



హైదరాబాద్,తరంగాలు

కుమారి ఆంటీ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. తన ఇంట్లోని పూజ గదిలో సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకున్న ఆమె.. ప్రతి రోజూ దేవుళ్లతో పాటు నిత్యం హారతులిస్తూ రేవంత్ రెడ్డికి కూడా పూజలు చేస్తున్నారు. ఈ రోజు తాను ఫుడ్ స్టాల్ నడిపిస్తున్నానంటే అందుకు కారణం సీఎం అని, ఆయన తనకు దేవుడితో సమానం అని అందుకే పూజలు చేస్తుంటానని చెప్పుకొచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సీఎంపై ప్రత్యేక అభిమానం హైదరాబాద్ మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలో కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ నడుపుతున్నారు. ఆమె ఫుడ్ స్టాల్‌లో తక్కువ ధరకే ఫుడ్ దొరుకుతుందని, టేస్టీగా ఉంటుందని కొందరు గతంలో సోషల్ మీడియాలో ఆమె వీడియోలో షేర్ చేశారు. ఆ వీడియోలు కాస్త వైరల్ గా మారడంతో కుమారి ఆంటీ సెలబ్రేటీగా మారారు. అయితే, పోలీసులు కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ తొలగించేందుకు ప్రయత్నించారు. కానీ, సీఎం రేవంత్ స్పందించి తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కుమారీ ఆంటీ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రత్యేక అభిమానాన్ని పెంచుకుంది.

## హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

-భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా
-విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు



హైదరాబాద్,తరంగాలు

: హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. పార్కులు, చెరువులు, ప్రభుత్వ స్థలాను కబ్జా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన బాధితులపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని, సీఎం స్పందించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు తమకు హైడ్రా చేసిన మేలును, కబ్జాదారులు వేధిస్తున్న వివరాలను పలువురు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యనగర్, కోహెడ, అమీన్‌పూర్, నాగిరెడ్డి చెరువు, ముత్తంగి, బడంగ్ పేట్ తదితర ప్రాంతాల్లో హైడ్రా వల్ల లబ్ధిపొందిన వారు పాల్గొన్నారు.

# ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

-ఎ రేటెడ్ కంటెంట్ లేకుండా చూడాలని ఉత్తర్వులు




న్యూఢిల్లీ ,తరంగాలు

'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.

## నిరుపేద యువకుడికి సీఎం రేవంత్ అండ

-వైద్య ఖర్చులను భరించేలా ఆదేశాలు జారీ



హైదరాబాద్,తరంగాలు

కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేక పోతున్న నిరుపేద యువకుడు రాకేష్ గురించి తెలుసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలించిపోయారు. తక్షణమే రాకేష్‌కు కావాల్సిన వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉచితంగా వైద్యం అందించడంతో పాటు రాకేష్ కోసం ఛార్జింగ్ వాహనాన్ని కూడా అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు రాకేష్ కుటుంబీకులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం తరఫున హామీ ఇచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన గూళ్ల రాకేష్ చాలా కాలం సూడో మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరగడంతో నడవలేని పరిస్థితికి వచ్చాడు. అయితే రాకేష్ కు ఆరోగ్యం మెరుగు కావాలంటే ఖరీదైన ఇంజక్షన్‌లను క్రమం తప్పకుండా ఇవ్వాలని వైద్యులు సూచించారు. పేదరికంలో ఉన్న రాకేష్ కుటుంబం ఖరీదైన వైద్యం చేయించ లేకపోతుందని, పత్రికలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. ములకనూరులోని ఓ ప్రైవేటు కాలేజీలో రాకేష్ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. స్వగ్రామం నుంచి ములకనూరు వెళ్లి రావడానికి చార్జింగ్ వెహికల్ ను కూడా ప్రభుత్వం అందించనున్నది. తమ బిడ్డను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాకేష్ తల్లిదండ్రులు గూళ్ల సమ్మయ్య, లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

## రాజలింగమూర్తి హత్య కేసుపై ఫాస్ట్రాక్ కోర్టులో విచారిస్తాం

దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల హస్తం
హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్,తరంగాలు

సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.


## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

-ఎంపిక చేసిన బిజెపి అగ్ర నాయకత్వం

న్యూఢిల్లీ,తరంగాలు

దేశ రాజధాని ఢిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువుదీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్ గుప్తా ను పార్టీ ఎంపిక చేసింది. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం. 2015లో ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి.

ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు.




# విలాసం కంటే సౌకర్యమే ముఖ్యం


గత ఏడాది బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో కలిసి వివాహబంధంలోకి అడుగుపెట్టింది కథానాయిక రకుల్‌ప్రీత్‌సింగ్. అయితే ఆ పెళ్లిలో అతిథులు ఫోన్‌లు వెంట తీసుకురావొద్దనే ఆంక్షలు విధించారు. ఈ విషయమై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది రకుల్‌ప్రీత్‌సింగ్. పెళ్లి వేడుకను అందరూ ఆనందంగా ఆస్వాదించాలనే ఆలోచనతో ఆ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'పెళ్లి ఫొటోలు అతిథుల ద్వారా బయటకు వస్తాయనే భయంతో ఫోన్‌లు నిరాకరించామని మీడియాలో వార్తలొచ్చాయి. వాటిలో వాస్తవం లేదు.వివాహ వేడుక చాలా సింపుల్‌గా జరుపాలనుకున్నాం. కొద్ది మంది సన్నిహితులను మాత్రమే ఆహ్వానించాం. నా దృష్టిలో విలాసం కంటే సౌకర్యం చాలా ప్రధానం. పెళ్లి తాలూకు మధుర క్షణాలను అతిథులు కూడా పరిపూర్ణంగా ఆస్వాదించాలని నో ఫోన్ పాలసీ పెట్టాం. పెళ్లి తర్వాత మేమే ఫొటోలను మీడియాకు విడుదల చేశాం' అని చెప్పుకొచ్చింది. రకుల్‌ప్రీత్‌సింగ్ తాజా చిత్రం 'మేరే హస్బెండ్ కీ బీవీ' ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది.



# ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు








బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.





# కెరీర్ విషయంలో సంతృప్తిగా ఉన్నా!

నేను ఇప్పటివరకు ఫుల్‌లెంగ్త్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ సినిమా చేయలేదు. ఈ సినిమాతో ఆ లోటు తీరింది. నా పాత్రకు కథాగమనంలో చాలా ప్రాధాన్యత ఉంటుంది' అని చెప్పింది రీతూ వర్మ. ఆమె కథానాయికగా సందీప్‌కిషన్ సరసన నటించిన చిత్రం 'మజాకా'. త్రినాథరావు నక్కిన దర్శకుడు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం కథానాయిక రీతూవర్మ పాత్రికేయులతో ముచ్చటించింది. 'మజాకా' సినిమాలో కావాల్సినంత వినోదంతో పాటు హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయని తెలిపింది. ఆమె మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను కాలేజీ అమ్మాయి పాత్రలో కనిపిస్తా.చిన్నతనంలో ఎదుర్కొన్న మానసిక సంఘర్షణ ఆమె వ్యక్తిత్వంపై ఎలాంటి ప్రభావాన్ని చూపింది? హీరోతో తన బంధం ఎలా సాగింది? అనే అంశాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తాయి' అని చెప్పింది. ఇప్పటివరకు ఈ తరహా క్యారెక్టర్ చేయలేదని రీతూవర్మ ఆనందం వ్యక్తం చేసింది. కెరీర్ విషయంలో బాధపడి సందర్భాలు ఎప్పుడూ లేవని, మనసుకు నచ్చిన పాత్రలు పోషించాననే సంతృప్తి ఉందని, కొన్ని ఫెయిల్యూర్స్ మినహా నాయికగా తనది విజయవంతమైన ప్రయాణమని రీతూవర్మ చెప్పింది.

# రామ్‌చరణ్‌తో నటించనున్న రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. 'పుష్ప–2'తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా 'ఛావా' సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'ఛావా' సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి ఇంకా చాలా సమయం ఉండటంతో కథానాయిక విషయంలో లెక్కలు మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం రష్మికకే అవకాశాలున్నాయని ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తున్నది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**